Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక
అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
బ్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 13 } 1921 సం॥ శ్రావణము { 9 సంచిక

విషయసూచిక

౧ శ్రీ కావ షష్టిపూర్త్యుత్సవము.
౨ త్రివర్గము. చివుకుల శ్రీనివాసశాస్త్రిగారు
3 సాక్షి.
౪ నాగరఖండము. పత్రికాధిపతి
౫ భారతీయప్రబోధము. పిసుపాటి చిదంబరశాస్త్రిగారు
౬ పాండవరాజసూయ పీఠిక. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహ
పోషకులకు రు 10 0 0 ..

చంద్రికా ముద్రా

Printed at the
and published at Gu
Janapa

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు

1 రామసింగుగారు, నెల్లూరు పాపురపు సంస్థానపు మేనేజరు, నెల్లూరు.
2 జాగర్లమూడి కుప్పుస్వామి నాయుడుగారు, కారంచేడు.
3 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట.
4 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
5 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
6 గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు.
7 కంకుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉల్లాం.
8 మోతే గంగరాజుగారు-విస్సన్నపేట, కుండేపల్లియొస్టేటుజమీందారు.

సహాయులు.

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 చింతలపాటి యజ్ఞయ్యగారు, మర్చెంటు, బెజవాడ.
3 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్డూరు సివారు.
6 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజర్లంపాడు.
7 ఎనమండ్ర లక్ష్మీనరసింహంగారు, మర్చెంటు, బెజవాడ.
8 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్ యినస్పెక్టరు,
రామకృష్ణరాజుపేట.
9 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
10 నెల్లూరు కేశ[illegible] దేశముఖుగారు, నెల్లూరు.
[illegible] స్త్రిగారు, చెన్నపట్టణం.
[illegible] ప్లీడరు, బెజవాడ.
[illegible] గారు, కరణం, దుగ్గిరాల.
[illegible] నర్సారావుపేట.
[illegible] మర్చెంటు, వినుకొండ.
[illegible] నల్లబల్లి.
[illegible] సబుయిన్స్పెక్టరు, తాడేపల్లి.
[illegible] శముఖుగారు, తమ్మవరం.
[illegible] గారు, దోనకొండ.

ఉపోద్ఘాతము

చదువరులారా !

ఈ "పాండవరాజసూయ" మను చిన్న నాటకమున శిశుపాలవధ రూపమగు నితివృత్తము తగుపాటి మార్పులతోఁ బ్రస్తావింపఁబడినది. ఇతర నాటక ప్రస్తావనలకును దీనికిని జాలభేదము కలదు. ఈయపూర్వ ప్రస్తావనయందలి విశేషమును దజ్ఞులవలన నెఱుఁగఁదగు, నేను బందరు హైస్కూలులోని యాంధ్రపండితస్థానమును వదలికొని స్వగ్రామమునకు వచ్చుదినములలో రచింపఁబడిన దగుటచే నిది యిప్పటికి సుమారుగా నైదుసంవత్సరముల క్రిందటనే ముద్రితము కావలసియున్నను నానా కారణములచే నింతవఱకుఁ బ్రకటితము కాదయ్యె. ఆలస్యమునకు కారణములలో ముఖ్యకారణమిటీవల ముద్రణవిషయమున మాకు సంభవించిన పాలుమాలికయే యని మా చదువరు లరయఁగలరు. యుపోద్ఘాత మింతకన్న విస్తరింపవలసినది కాకున్నను ప్రస్తుతము నిర్వ్యాజముగా నన్ను నెలకు 25 రూపికలవంతున నొసఁగి గౌరవించుచున్న శ్రీ శ్రీ రావు రామయ్యాంబా రాజ్ఞీమతల్లికం గూర్చియు వీరిసోదరులును వీరికిట్టి యశస్కరములగు మహాకార్యములకు మార్గప్రదర్శకులును, ఆంధ్రభాషా నిత్యపోషకులునునగు శ్రీ శ్రీ చెలికాని లచ్చారావుగారిం గూర్చియుఁ గొంతయేని ప్రశంసింపకుండుట కృతజ్ఞతాగుణము గాదనియెంచి యేతద్రచన చాలఁగాలము నాఁటిదే యైనను బ్రచురణము నాఁటికి వీరికిని నాకును బాల్యపాలక సంబంధమనువుపడుటచేఁ గొంత ప్రస్తావించుచున్నాఁడను.

(కామేశ్వరీశతకమునుండి)

మ॥ నరనాథుల్ పలుమంది మిత్రులయి యున్నంగాని తత్సన్నిధిన్
స్థిరవాస మ్మొనరించునట్టిపని నాచేఁగాదు నీవంటి స
త్కరుణాశాలిని పెంపఁగాఁ బెరిగి విద్యాబుద్ధులన్నేర్చి నేఁ
బరులన్నిత్యముఁ గొల్చు టొప్పగునె యంబా? దేవి? కామేశ్వరీ!

(గురుదక్షిణనుండి)

ఉ॥ ఎందఱు రాజులుండిరి యహీనులు నాయెడఁ బేర్మిభక్తియున్
వింతతనంబు గల్గినవివేకులు; వారలయొద్ద నుంటినే?
గందరగోళమైన మదిగల్గిన వాఁడ స్వతంత్రుఁడన్ జిదా
నందుఁడ నే నొకానొకని నాయకుఁగా నరి యుంచి యుందునే॥

పై పద్యములయందలి నాయభిప్రాయమునకించుకయు మార్పు లేనిపద్ధతిని శ్రీలచ్చారావుగారు నాకీపోషణ భృతకమునేర్పఱిచి వారి సోదరీమ తల్లికకుఁ గృతయుగదాతృత్వపదవిని వసుర్థించిరని వ్రాసియు చున్న నాప్రాఁతవలన సర్వమును విజ్ఞలోకమునకు సుస్పష్టమే కావున దీని నింకవిస్తరింపక యీరాజ్ఞింగూర్చి యొకపద్యము నుదాహరించుచు న్నాఁడను.

క॥ కోలంక వీరవరముల
నేలుజమీందారు రాలు హితమతితో నేఁ
డాలంబమగుచు గవితో
ద్వేలున్ బోషించుచుండె వెంకటశాస్త్రిన్॥

ఈపద్యము మాతిరుపతిశాస్త్రి తుట్టతుదిదినములలో రచింప మొదలిడిన "ప్రభావతీ ప్రద్యుమ్న" నాటకపుఁ బ్రస్తావనలోనిది. అందలి—

కవికుత్కీలున్ బోషించుచుండెఁ దిరుపతిశాస్త్రిన్॥

అనునది పరిస్కృతోచితముగా నిందు మార్పఁబడినది. ఇందలి కోలంక వీరవరగ్రామములు పిఠాపురమునకు సమీపమునందలివి. శ్రీశ్రీ ఘోలవరపు జమీందారుగారు స్వర్గతులైన పిమ్మట తిరుపతిశాస్త్రి రెండు వత్సరములు జీవించియుండెను. ఆకాలమున నతని సబహుమానముగ రప్పించి సర్వవిధముల నాదరించి పోషించిన వారీ రామయాంబారావుగారే, ఇటీవల నాతని కుటుంబమునకు వత్సరమొక్కటికి నూటపదియాఱులవంతున శాశ్వతవార్షికము నేర్పఱిచిన

దయావతి యీపతివ్రతాతిలకమే, ఆయీయంశములు నాచే నీమధ్య రచింపఁబడిన "దివాకరాస్తమయమున" విస్తరింపఁబడి యుండుటచే నిందింతతో ముగింపఁబడుచున్నది. ఇంతదనుక మాగ్రంథములలోని పీఠికలలో నిరువురపేరులును నుండుట మీరు చూచుచున్నారు, ఆగ్రంథములలోఁ గొన్ని యుభయరచితములైనను గొన్ని యీనాటకముంబలె బ్రత్యేకరచనలును గలవు, ఏమైనను నుభయనామము లుండుటయే మీరెఱుంగుదురు, ఇపుడా గర్వకు భంగముగలిగించిన భగవంతుని చైదికివ నుడుచు నేనొక్కఁడనే చేవ్రాలుచేయుచు నీయుపోద్ఘాతమును ముగించుచున్నాఁడను.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, శతావధాని.

ఇందువచ్చుపాత్రములు.

౧ సహదేవుఁడు

౨ శిశుపాలుఁడు

3 ధర్మరాజు

౪ భీముఁడు

౫ అర్జునుఁడు

౬ నకులుఁడు

౭ భీష్ముఁడు

౮ నారదుఁడు

౯ శ్రీకృష్ణుఁడు

౧౦ నందికేశ్వరుఁడు

తప్పొప్పులు.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
8	7	డై	డై
8	12	దిక్షు	దిక్షా
7	8	పం	వం
7	4	చిన	బిన
7	9	తెలుంగ	వెలుంగ
7	11	ద్రుంప	దుప్రింగ
8	18	తేఁడి	లెండి
8	14	చ్ఛర	చ్చర
9	20	కెవ్వఁడో	కెప్పుడో
8	24	వల్లగా	చల్లఁగా
11	19	టుల్	టిల్
12	5	కా°లు	కా లి
12	16	తిఘ	తిఘు
13	14	తొందర	తొందరగా
14	20	ల్లసంత	ల్లంతన
15	9	కట్టిఁచుల్	కట్టిఁడుల్
15	26	తక్షుణ	తత్క్షణ
16	9	మది	మధి
17	21	ఫా	ధా
18	2	ఢైర్య	ధైర్య
19	15	నవ్వఁగు	నవ్వఁగ
21	15	లెట్టి	లెన్ని
22	16	బెరిగ	బెరిఁగ

అభినవసరస్వతి

సంపుటము ౧3 { గుంటూరు. దుర్మతి సం॥ భాద్రపదమాసము. } సంచిక ౧

సా॥ షష్టిపూర్త్యుత్సవము.

ఈమహోత్సవము గుంటూరుజిల్లా బాపట్లతాలూకాలోఁజేరిన కారంచేడుగ్రామములో సు॥ యార్లగడ్డ రంగనాయకులు గారను నొక్క కమ్మగృహస్థుచే మహావైభవపూర్వకముగ దుర్మతిసంవత్సర శ్రావణబహుళ షష్ఠిసద్వితీయులను జరుపఁబడినది-వీరిపూర్వికు లరువదివత్సరములనాఁడొక వ్యాపారము నుపక్రమించి బహువిధములకు లాభములఁ గాంచినకతంబునఁ గృతజ్ఞతాసూచనార్థమై సంపదభివృద్ధిదాయకంబును నిరవధికశ్రేయఃప్రాప్తివిధానమునగు నీవ్రతమును సలిపిరి. దీనికై తెనాలి బెజవాడ గుంటూరు నెల్లూరు బందరు రాజమహేంద్రవరము మున్నగుప్రదేశములనుండి వేదశాస్త్రశ్రౌతములందు ఖ్యాతిగాంచినట్టియు యజ్ఞము చయనము మొదలగు మహాక్రతువులనాచరించినట్టియు పండితప్రవరులును గవులును పత్రికాసంపాదకులును రాజకీయోద్యోగులును పెక్కండ్రు రావింపఁబడిరి-రెండుదినములు షష్టిపూర్తికలోక్తప్రకారము జపహోమతర్పణబ్రాహ్మణసమారాధనములు భక్తిశ్రద్ధాపూర్వకముగ నొనర్పఁబడినవి-వచ్చినపండితుల కొక్కొక్కరికి ౧౦రూపాయలకుఁ దక్కువలేకుండ ౧౬ వఱకుఁ దామ్రకలశవస్త్రదానపూర్వకముగా నొసంగఁబడియె. ప్రతిబ్రాహ్మణునకును శ్రద్ధాపూర్వకముగ నమస్కరించి వారలిచ్చు నాశీర్వాదమును గ్రహింపఁగలిగె-అబ్రాహ్మణప్రచలనము [నాన్ బ్రాహ్మెన్ మూవ్మెంటు] ప్రబలియున్న యిక్కలికాలమునఁ దాను శూద్రప్రముఖులలో నొక్కఁడయ్యుఁ దనబంధుమిత్రులు పలువురు భిన్నాభిప్రాయులైయుండినను వేదశాస్త్రవిధులకు బద్ధుఁడై పూర్వాచారములఁబాటించి దానిరెడ్డి వెంకటాద్రినాయఁడుంబోలె మహాదాతయై బ్రాహ్మణసన్మానము గావించుట జన్మాంతరపుణ్యఫలంబనియే భావింపవలసియున్నది-చమురుచే వెలిఁగెడిదీపములు గాలి కారిపోవునుగాని రత్నమయప్రదీపములుఝంఝామారుతంబుచేతనైనను గాంతివిహీనంబులు గాఁజాలవు అట్లనే పురాతనసద్వాసనానిబిడితస్వాంతులగు సాధుజనులఁ బాపవాసనాదూషితచేతస్కులమాటలు

కలాపంబులవు-ఇట్టి తత్తద్వర్ణాశ్రమధర్మపరిపాలకులై తమకర్తవ్యము నెఱవేర్చెడి సాధుజను లక్కడక్కడ నివసించుటచేతనే భరతవర్ష మిప్పటికి నన్ని దేశములకంటెఁ గర్మభక్తిజ్ఞానభూయిష్ఠమని వేనోళ్లఁ బొగడఁ బడుచున్నయది-ఇట్టివారిని దాక్షిణ్యముగాఁ జూచుకొని బుద్ధిశాలురగు నాయావర్ణములలోని ధనికులను భూస్వాములను దేవతవిధుల నెఱవేర్చునెడల భరతవర్షమున సకలవిద్యలును శాశ్వతములై యుండఁగలవని నమ్ముచున్నవారము.

—:౦:—

త్రివర్గము.

(ఆశ్రమముల అర్థానుబంధము)

ధర్మస్వరూప మెచ్చట నుడువఁబడియుండెననఁగా వేదమునందు. ఆ వేదమునందు ధర్మస్వరూపమును ధర్మమునాచరించు పద్ధతులును చక్కఁగా వ్యాఖ్యాతములై యున్నవి కావున వేదమును ముందు గ్రహింపవలెను. వేదమును గ్రహించుటకొఱకు ప్రత్యేకమొక యాశ్రమమును నియమించిరి. అదియే బ్రహ్మచర్యాశ్రమము. బాలుఁడు మొదలు సంస్కృతుఁడై గురువులయొద్ద వేదాధ్యయనము చేసి తదంగభూతములగు శాస్త్రంబులఁ జక్కఁగాఁ జదివి వేదధర్మంబుల నెక్కుడుశ్రద్ధతో గ్రహించి పిమ్మట ధర్మాచరణయోగ్యంబగు గృహస్థాశ్రమమును స్వీకరింపవలయును. బ్రహ్మచర్యాశ్రమంబునఁ గులోచిత సంధ్యావందనము వేదాధ్యయనము విఘ్నకరముగాని యగ్న్యుపాసనయు నియమించిరి. అనఁగా నుత్తరాశ్రమమున నాచరింపఁబోవు ధర్మమున కనుకూలమగు విద్యలన్నియు గురువులయొద్ద గ్రహించుటకొఱకే యీయాశ్రమము నియమింపఁబడినది. ధర్మమును ముఖ్యముగా నాచరించుటకొఱకుఁ గాదు. కేవలము ధర్మాచరణకొఱకే గృహస్థాశ్రమము నియమింపఁబడినది. కనుకనే ఆ ధర్మోపయోగ విద్యాభ్యాసముమాత్ర మీబ్రహ్మచర్యమునందుఁ బ్రధానము. సంధ్యావందన భిక్షాటనాదు లేతదధ్యయనాంగములై చెప్పఁబడెను. ఇచ్చట ధర్మవేత్తయై విద్యావంతుఁడై ధర్మాచరణకొఱకు దారిచూచుకొనవలయును. ధర్మముచేయుటకుముందు యోగ్యతను సంపాదింపవలెను. యోగ్యుఁడైనవాఁడ నగ్నిసాక్షికముగఁ గన్యను పాణిగ్రహణముచేసికొని సహధర్మచారిణిగా నేర్పఱచుకొనవలెను. కావున ముందు వివాహి

తుఁడు కావలెను. వివాహితుఁడు కానివాఁడు ధర్మమును జేయఁదగఁడు. అగ్న్యుపాసన చేయవలయునన్న నగ్నిరక్షణాదికకార్యములు భార్యాధీనములైయున్నవి.

భార్యలేకున్న యజ్ఞాది ధర్మములాచరించుట కవకాశములేదు. 'అతిథ్యభ్యాగత దేవపితృపూజాదికార్యములు పత్నియుండి పాకాదులనెఱవేర్చి సంభారంబుల సిద్ధముచేసియుంచినఁగాని చేయుటకు సాధ్యపడ నేరవు. ఇయ్యవి ప్రతిగృహస్థునింటను నను భవములోనున్న విషయములె యైయున్నవి-కావున యోచింపఁగా భార్యను గ్రహించుట ధర్మాచరణకొఱకె. చూడుఁడు-వివాహసంకల్ప మెట్టులున్నదో, సూ॥ "ధర్మప్రజాసంపత్త్యర్థం స్త్రియముద్వహే" ధర్మసంపదకొఱకును బ్రజాసంపదకొఱకును గన్యను గ్రహించుచున్నానని చెప్పుచున్నాఁడు. ఇచ్చట నర్థకామములను గోరియుండలేము. అర్థకామములవసరములేదని కాదు. భార్య ధర్మార్థకామములను మూఁడింటిని లభింపఁజేయుచున్నది-సహధర్మిణియై ధర్మమును నిష్ఠురాలై కామమును సుపుత్రియై యర్థమును నిచ్చుచున్నది-అయినను భార్యనుస్వీకరించుటకు ధర్మప్రజాసంపత్తులు రెండే ముఖ్యహేతువులుగాఁజెప్పిరి. దీనివలన నర్థకామము లవసరములేదని కాదు. వాని విషయము వెనుకఁజెప్పఁగలను. ఇచ్చట రెంటినే గ్రహించుటకు హేతువేమన ధర్మార్థకామములను పురుషార్థములలోఁ బ్రధానము ధర్మమే కావున ధర్మసమృద్ధికొఱకని యొక్క ధర్మమునే స్వీకరించినతోడనే యర్థకామములును ననుచరములై వచ్చుచున్నవి. ధర్మము [illegible] ముఖ్యహేతువు. అర్థకామములు గౌణములు. ధర్మమువలననే యర్థకామములు సిద్ధించును. అట్లయినఁ గేవలము ధర్మసంపత్తికొఱకనియే చెప్పవలెనుగదా? ప్రజాసంపత్తికొఱకనియు నేలగ్రహింపవలెనని యడుగుదురు. పత్నిని గ్రహించి కుటుంబీకుఁడయిన ధర్మము విధ్యుక్తప్రకార మాచరించుచుండి యనాదిసిద్ధమయి వచ్చుచున్న 'వంశతంతువు విచ్ఛేదము కాకుండునట్లు భార్యయందు సుఖనంతానమును బడసి వారలకు విద్యలనేర్పించి తదుపరి వారలయందే కులక్రమాగత సద్ధర్మోద్ధరణభారంబు నునిచి తాను ధర్మపత్నీసమేతుఁడై పుణ్యవనమునకేగి వానప్రస్థుండై యింద్రియోపరతిం జెంది యాత్మజిజ్ఞాసువు 'కావలెను' అగ్నిసాక్షికముగ గ్రహించిన ధర్మపత్నియందు సత్సంతానమును 'బడయనివాఁడు వంశతంతు ధర్మతంతువుల ఛేదించినవాఁడగును. వంశధర్మతంతుచ్ఛేదకునకు సద్గతులు గలుగనేరవు. అందుకైయే. "అపుత్రస్య గతిర్నాస్తి"యని నుడివిరి. ధర్మవేత్తలగు ఋ

షిపుంగవు లిట్లు యోచించి యనుకూలములగు మార్గము లేర్పఱచియుండిరి. ఈదంపతు లచే సంపాదింపఁబడు ధర్మార్థకామములయం దీయుభయులకును సమానాధికారము కలదు. కన్యాదానానంతరము కన్యతండ్రి జామాతచే నగ్నిసాక్షికముగా నిట్లు ధర్మార్థకామములగుఱించి ప్రమాణముచేయించుచున్నాఁడు. సూ॥ ధర్మేచ కామేచ త్వయైషా నాతిచరితవ్యా. [వరః] నాతిచరామి; ఓయివరుఁడా ధర్మార్థకామములయం దీకన్యకను నీ వతిక్రమించి వర్తింపఁదగదని కన్యాదాత చెప్పఁగా నగ్నిసాక్షికముగ ధర్మార్థకామములయం దీకన్యనతిక్రమించి వర్తింపనని వరుఁడు చెప్పుచున్నాఁడు. ధర్మార్థకామమోక్షములను చతుర్విధపురుషార్థములలోఁ జతుర్థపురుషార్థమగు మోక్షము కేవలము జ్ఞానైకసాధ్యముగావున నాజ్ఞాన మనేకజన్మార్జితపుణ్యపరంపరా పరిపాకసాధ్యమగుటచేత దానియం దొండొరులకు సంబంధములేకున్నను దద్వ్యతిరిక్త త్రివిధపురుషార్థములు ప్రతిమానవునిచేతను సంపాదింపఁదగినవి కావున వానియందు వీరిరువురికిని సమానాధికారముగలదు. ఈపురుషార్థములు మూఁడును ప్రధానభూతమగు ధర్మము వలననే సిద్ధించునుగాన వీరిరువురు ధర్మసేవ ప్రధానముగఁ జేయవలెను. లేకున్న ధర్మము నష్టమగును. ధర్మము నష్టమైన ననర్థములు పెక్కులు వాటిల్లును. మూఁడవ గీతలలో శ్లో॥ ధర్మే నష్టే కులంకృత్స్న మధర్మోభిభవత్యుత, అధర్మాభిభవాత్కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః, స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః, సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ, పతంతిపితరో హ్యేషాం లుప్తపిండోదకక్రియాః ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన, నరకే నియతంవాసో భవతీత్యనుశుశ్రుమః॥ ధర్మము నశించినఁ గులమెల్ల నధర్మాక్రాంతమగును. కుల మధర్మాక్రాంతమైనఁ గులస్త్రీలు దోషిణులగుదురు. కులస్త్రీలు దుష్టప్రవర్తనలవారగుటచే వర్ణసంకరము వాటిల్లును. వర్ణసంకరమువలనఁ గులఘ్నులకును గులమునకును నరకము సంభవించును, వీరిపితరులు లుప్తపిండోదకులై నశింతురు. పితరులకుఁ బిండోదకాదులు చెందఁజేయక కులధర్మములఁ ద్యజించి వర్ణసాంకర్యమునుజెందిన మానవులకు నరకమునందు నియతనివాసము సంప్రాప్తమగును. ధర్మలోపమువలనఁగదా యిట్టియనర్థము వాటిల్లుచున్నది. కనుక మానవులు జాగరూకులై ధర్మము నష్టముకాకుండునట్లు వర్తింపవలెను. ఇఁక నర్థకామముల విచారింతము. అర్థకామముల స్వరూప మిదివఱకే చెప్పఁబడినది. ఈయర్థకామములకుఁ బృథక్సేవలేదు ధర్మాచరణవలననే సిద్ధించుగు. సూ॥

యథామ్రేఫలార్థేనిమిత్తే ఛాయాగంధా వనూత్పద్యేతే ఏవం ధర్మంచర్యమాణం మర్థా అనూత్పద్యంతే॥ పురుషుఁడు ఆమ్రఫలభక్షణమును ముఖ్యఫలముగఁగోరి ఆమ్రవృక్షమును వేసి కాపాడుచుండ ముఖ్యమగు ఫలభక్షణప్రాప్తియేగాక ఛాయాగంధరూపములగు నాగంతుక గౌణఫలము లెట్లు కలుగునో యట్లే ధర్మము నాచరించువాఁడు ధర్మరూపమగు ముఖ్యఫలమును గాక యర్థకామములను నాగంతుక గౌణఫలముఁ గూడఁ బొందుచున్నాఁడు. అర్థకామములను బొందుననియే చెప్పనేల. సర్వశ్రేయోదాయకమగు మోక్షమునయిత యీధర్మమువలననే పొందును. చూడుఁడు శ్లో॥ ధర్మాత్సుఖంచ జ్ఞానంచ జ్ఞానాన్మోక్షోధిగమ్యతే॥ ధర్మమువలన నభ్యుదయకసుఖములను జెంది జ్ఞానమును బడయును. జ్ఞానమువలన నిరుపమానందమగు మోక్షముసంప్రాప్తించును. కనుకనే ధర్మమాచరించునపు డర్థకామముల విడువరు. ధర్మమాచరించుటకుఁ దగినకాలమునువిడిచి మిగిలినకాలమునందున నర్థకామముల సేవింపవలయును. లేకున్న నుపరమించవలెను. చూడుఁడు. గృహస్థునకుఁ బ్రాతఃకాలమునందలి బ్రాహ్మముహూర్తము మొదలు రాత్రి నిద్రించువఱకును బ్రతిముహూర్తంబున నియమితధర్మకార్యములు గలవు. ఈకాలములయం దర్థసంపాదనార్థమై రెండుమూఁడుముహూర్తములు మాత్రము విడిచిరి. ఆకాలమునం దెంతయార్జింపఁదగియున్నదో దానినేసంతసింపవలసినట్లు విధియై యున్నది. అట్టియర్థార్జనయు ధర్మానపేతమై యుండఁగూడదు. ధర్మభంగభయముననే కృషివాణిజ్యసేవాదివృత్తులు ధర్మపవిత్రుల కనర్హంబని నుడివియున్నారు. అనఁగా విధ్యుక్త ధర్మానుష్ఠానమునకు లోపము కలుగఁజేయక స్వకుటుంబపోషణకుఁ దగినయర్థమునే సంపాదింపవలెనుగాని యిచ్ఛాధీనమైనట్లు ద్రవ్యమార్జించుట భావ్యముకాదు. కామము నయిత మిట్లే సేవింపవలెను. [సశేషము]

—:o'—

స్వోక్తి.

జపూంల శాస్త్రి యిట్లుపన్యసించెను.

ఆగస్టు మొదటి తేదీని జరిగిన యొక సాహాయ్యనిరాకరణపు సభకు నేను గూడఁ బోయితిని. ఆసభయందు స్వదేశీయవస్త్రధారణమును గూర్చియు విదేశీయవస్త్ర బహిష్కారమును గూర్చియు స్వదేశపరిపాలనా సౌకర్యమును గూర్చియు- విదేశీయపరిపాలనా కష్టములఁ గూర్చియు వక్తలు వారివారికిఁ దోఁచినట్లు ముచ్చటించిరి. ఆయుపన్యాసములతో మనకిప్పుడు పనిలేదు.

ఆ సభలో దాదాపుగా నందఱు స్వదేశీయాంబరాలంకృతులై కనుపట్టిరి. సభాస్తారలెల్లరు "మీబట్ట లెక్కడివయ్యా మీబట్ట లెక్కడివయ్యా?" యని యన్యోన్యసంప్రశ్నాలాపకలాపులై ప్రకాశించిరి. మావి పొందూరువయ్యా యనియొకరు, మావి నరసన్నపేటవయ్యా యని యొకరు, మావి పీఠికాపురపుసంతలోనివే యయ్యా యని యొకరు,

మావి తాటిపాకసీమవయ్యా యని యొకరు, మావి బనార్ జల్లీపాటివయ్యా యని యొకరు, మావి మాసొంత చగ్గములలోనివే యయ్యా యని యొకరు, నిట్లనొక్కరొక్కరు ప్రదాన ప్రవీణులై భాసిల్లుచుండిరి. వీరిబట్టలను వారు నాడెము చూచిరి. వారి బట్టలను వీరు నాడెము చూచిరి. వీరు తలలు నిలువుగ నూపిరి. వారు తలలు వడ్డముగ నూపిరి. వీరి యుత్తరీయముల బరువు వారు చూచిరి. వారి యుత్తరీయముల బరువు వీరు చూచిరి. వీరు తలలు పంకించిరి. వారు తల లెకుగవైచిరి. వీరి గాంధిటోపిలను వారు నెత్తిపైఁ బెట్టికొనిరి. వారి గాంధిటోపీలను వీరు నెత్తిపైఁ బెట్టుకొనిరి. వీరు కనుబొమ్మలు పైకెత్తిరి. వారు మూతిమూలలు దిగువకువంచిరి. ఇంక సభవారందఱు సభావ్యాసాంగపరిసమాప్తిమొనర్చుకొని లేచిపోవుచుండఁగా నేను లేచి [నాకంతకంటె సమయము దొరకలేదు] "అయ్యా! నే నేమైనా మాటలాడవచ్చునా?" యని యధ్యక్షు నడిగితిని. అందఱు నావంకఁ జూచిరి. నాకు నూత్నవస్త్రము లేమియు లేవు. ఆ దినమున స్వదేశీయవస్త్రధారణము తప్పక చేయువలయునన్న నియమము నున్నట్లుకూడ నే నెఱుగను. సభాధ్యక్షుఁడు నదీమోహనవ్యాసమున కనుజ్ఞను బ్రసాదించుటతోడనే నేను వ్యాసరంగమునకుఁ బోయి నిలువఁబడితిని. నాకుఁ గరతాళము లీవచ్చునా కూడదా యని కొందఱు గుసగుసలాడిరి. కొందఱు గుజ్జిటలుపడిరి. కొందఱు రెండు చేతులు చప్పుడు కాకుండఁ జేర్చిరి. కొందఱు చప్పటలిచ్చుటకెత్తి వేసినచేతులలో నొకదానినిఁ జప్పున జేబులోను వేరొకదానిని నుదుటిమీఁదను బెట్టుకొనిరి. ముత్తముమీద చింకిచేఁట కొట్టు చవుటి తేఁబాకపు గుల్లబారు కరతాళములు, రెండో రెండున్నరయో నాచెవిని బడినట్లు నాకు జ్ఞప్తిలేదని మాత్రము చెప్పఁజాలను. నే నిట్లు పన్యసించితిని.

"నాయనలారా! ఆహా! ఏమి దివ్యదర్శనమిచ్చుచున్నారు! స్వదేశీయ వేషములతో మీరెంత తేజస్వంతులై వెలిఁగిపోవుచున్నారు. మీరింగ్లీషు ఫ్లానలు పంట్లనులు తొడిగికొనినప్పుడు, ఫ్రెంచిట్వీడ్లు ఫ్రాకు లుపయోగించినప్పుడు, మీరింత శోభాసమన్వితులుగ నుండలేదు. మీ రీముతుకగుడ్డలలో తగియున్నారు. మీకీ ముతుకగుడ్డలే తగియున్నవి. ఏలయన, నివిమీ దేశమునఁ బుట్టినవస్తువులు. మీచేతులతోఁ జేయఁబడిన వస్తువులు. మీసొంతవస్తువులు. మీవస్తువులే మీకుఁ దగును. మీరే మీవస్తువులకుఁ దగుదురు. కాని యింకను స్వదేశీయ వేషధారణమందు సంపూర్ణతసిద్ధింపలేదు. ఇంతమాత్రమునకే స్వదేశీయవేషసమగ్రత సిద్ధించినదని సంతోషింపకుఁడు. కొన్ని లోపములున్నవి. అవి సంక్షేపముగాఁ జెప్పెదను [తిరగ సభచాలింపఁబోవుసరి కారంభించితివి. అయిదునిముసములకంటె నెక్కువమాటలాడ వీలులేదని యధ్యక్షుఁడనెను] చిత్తగించి త్తమని నే నిట్లు చెప్పితిని.

నాయనలారా! దాదాపుగా మీయందఱియొడళ్ళమీఁది యజ్ఞోపవీతములు విదేశీయపుఁ నూలుతో వడకఁబడినవి కాని మఱియొకటి కాదు. అట్టి జన్నిదము లీదినము

నానే త్యజించి స్వదేశీయపుఁ బత్తితో, స్వదేశీయపుఁ గస్తురితో విభూతితో, వేద
ఘోషముతో, నొడఁకఁబడిన స్వదేశీయ యజ్ఞసూత్రములనే ధరింపవలయును. ఇది
యత్యంతముఖ్యాంశము. ఆపట్టుదలను ఖూర్తిగ నహించవలసినది. లోన జిలుగుమున
స్లైట్టి పెట్టి పాతలను బైకెంతలో మిక్కిలైన నేమి నిరసింపగను? అదిగాక మీరు ధరిం
చిన మోటుదుప్పటములలో, మొండి బట్టలలో, దొగచావుగుడ్డలలో, దేశవాళిగుడ్డ
లలో, సన్నియు సంపూర్ణముగా స్వదేశీయములే కాని సందియమువలదు, విదేశీయపునూలు
పడుగుతో స్వదేశీయపు నూలు పేకతో సర్వసాధారణముగా నేత జరుగుచున్నది.
క్రొత్తకుండ యేమి ప్రాతతెడ్డేమి? నిలువు విదేశీయగుడ్డను స్వదేశీయతయునా?
ఈసాంకర్యమేతగదు. మఱియొక్కలోపము గనుచున్నది. మీస్వదేశీయపుదుస్తులింకను
విదేశీయపుఁ బద్ధతిగాఁ గుట్టించుచున్నారు. అది తప్పు. స్వదేశీయపు గుడ్డతోఁ బం
ట్లములు కుట్టించి మీలోన నేవలు తొడుగుకొనుచున్నారు. స్వదేశీయపు గుడ్డయైనను
సంతోసమే. పంట్లమును ధరించుట స్వదేశీయపద్ధతియా? కాదే! గనికిమాలిన యీ
పంట్లముల పద్ధతిని వదలి కంచెకట్టు ధోవతులతో వేయవలయును. అదిగాక టర్ను
కలరుతో, బాచిపాకెటులతో టిక్కట్టు పాకెట్టుతో వెనక ఫ్లాపులతో ముందు
మూఁడు తవ్వల యాడబడుల పట్టుదగిన షర్టులు పాకెట్లు, మీ కోట్లు లెందులకు?
శుద్ధమనదేశవాని కుట్టువెఖరి మనకేల? ఈ ఫ్యాషనుపద్ధతిని ఖూర్తిగా వర్జింపవలసినది.
అయ్యయో! ఆపట్టు కోట్లున్నవో చూచుకొంటిరా? ఆ 'కాలరు'లేమి ఆ 'బొత్తము'
లేమి ఆ కుక్కచెవులలోనే యెల్లివైనను బిమ్మంటులేమి! వెనుకఁ గుచ్చులేమి! ముం
దుఁ 'ప్లేటు'లేమి! చేతులకు 'కఫ్సు'లేమి! ఎంతమాత్రమును సరిగా లేదు. ఈపద్ధతులన్ని
యేవో బహిష్కరింపఁబడిగిన వేమన నాగ్యకాలపుఁ * ఉపనిషత్-ఋషి స్మృతికాలపు ఉం
గరఖాల-ప్రక్కబొందులతో నెడుటిబొందులతో నిండి దేశమందు దవతరింపవలసినదే-
ఇదిగాక తలలపైఁ గొందఱకు విదేశీయపు టోపీలు కనబడుచున్నవి. అవి తీసి పాఱ
వైచి అంగవస్త్రమును చుట్టుకొందుగుక టముగానైన జుట్టుకొనవలసినది. కాలి జోళ్ళ
మాటేమి? ఇంకను స్లిప్పరు లెందులకు? ఇంక బూట్లెందులకు! చెప్పులు స్వదేశీయపువే
కానిండు, విదేశీయపువే కానిండు. పనివాండ్రు స్వదేశీయులై కానిండు. విదేశీయులే
కాండు. ఆపద్ధతియే నిరాకరణీయము. ఆకుచెప్పుల జోడో మీసాలచెప్పుల జోడో
తొడిగికొనవలసినదే కాని యిది పంకిరావు ఎంత ... వైఖరియైన నేమి? అయ్యో
రయ్యో చేతిలో నమెరికావారి పెన్సిలయ్యెను ముక్కున జర్మనీవారి అద్దమయ్యెను.
జేబులో జపానువారి పొడుముడబ్బి యయ్యెను. చేతికి స్విసు సంబంధమైన రిస్టువాచి
యయ్యెను. ఇంతకంటె సమయమెప్పుడు? ఓ. ఇంతకంటె మహాపుణ్యకాల మేము
న్నది! ఇవి యన్నియుఁ గూడఁ గట్టకట్టి కృష్ణానదిలోఁ బారవేయఁగూడదా? నడు
ముచుట్టు జర్మనీ-నెత్తిమీఁద హాలండు-ముక్కుమీఁద జపాను-చేతికి స్విట్జర్లాండు
చెవితమ్ముల నింగ్లాండు. ఎందులకీ నానాదేశసాంకర్య సమమ్మానము. సర్వము

సముద్రగామి కావలసినదే. స్వదేశీయపు వస్త్రములను ధరించితి మనుచున్నారు. కుట్టినయంత్రములు విదేశీయ యంత్రములు. దారము విదేశీయపు దారము. [ఇది నేను చేతితో కుట్టినదయ్యా-ఇది మాయాగుడువారు కుట్టినదయ్యా అని సభలో కేకలు] సరే నాయనలారా! సంతోషమే. సాహెబుని రాకరణమనియు స్వదేశీయపాలనమనియు నింకేమేమో యనియు నాతలయంత యక్షరములతోఁ బత్రికలపై ముద్రించుచున్నారు కదా! ఈముద్రాయంత్రము లెటనుండివచ్చినవయ్యా! [అయ్యా-అంతవఱ కిప్పుడెందులకు-స్వాధీనములైన సులభ కార్యములేవో-అవి ముందు చేసికొనవలయును]అని సభలో కేకలు] నాయనలారా! అలాగా సంతోషమే. సులభసాధ్యములైన పనులను ముందుగాఁ జేసికొమ్మని చెప్పినారు సంతోషమే. అట్టులైన నరణాడబ్బులతో, అయిదు నిముసములలో, రవంత పిలక యట్టేపెట్టి, కొయ్యపిడిచేత కత్తితో, గొరిగించుకొనవచ్చునుకదా. మీలోనకేశులకీ క్రాపు లెందులకు? ఈ క్రాపులు మీ తాతలనాడు ముత్తాతలనాడు నెఱుఁగుదురా? అవేమి-యందమా-చందమా? మూతిఁగొరుగుడేమి? తల పెరుగుడేమి? మీరీ క్రాపులు నిర్మూలన మొనర్చినఁగాని మీకు స్వదేశీయపు మొగమే యమరదు. ప్రథమమునందుఁ దలలోనే స్వదేశీయపు టాకృతి లేనప్పుడు దేహమందు తాటిపాక తెరచాపగుడ్డ యున్ననైన నేమి? ఈనడుమ మామిత్రుఁడొకఁడు తూర్పున నేసిన మంచపునవారుపట్టెడుకొని తలకుఁజుట్టుకొనినాడు సంతోషమే. తలపై నున్న గుడ్డయే కాదు. తలమీఁద జుట్టుకూడ స్వదేశీయపుదై యుండవలెను. తలలోని మెదడుకూడ స్వదేశీయపుదై యుండట యంతకంటె ముఖ్యము. కాఫీతాగుట స్వదేశీయపుపద్ధతి కాఁబోలు నేమి! ఆబుద్ధి మీకేల? వాటీజు ఆల్ దిస్? వాటీజు ఆల్ దిస్? యు, డూనాటు సీం, టు అండరు స్టాండు, ది ఎకనామికలు వాల్యూ, ఆఫ్ ది స్వదేశీ క్లాతు ప్రోబ్లెమ్! అని సభాపతి నన్ను సుందలించెను. సెబాస్ అది యొకటియా నాయనా మీస్వదేశీయ వేషము లింతటితోడనే సంపూర్తియైనదని సంతోషింపవలదనియు, బాహ్యముగా నాంతరంగికముగా నింక నెంతయో యభివృద్ధి కవకాశమున్నదనియును, అట్టి యభివృద్ధి రాఁదగిన సుదినములకై యుత్సాహపూర్ణులై నిరీక్షించుచుండుడనియు, నేను జెప్పఁబోవఁగ నీవామాత్రమైనఁ దెలిసికొనక పోవుట యటులుండఁగ- మీ బుద్ధి నాకేదో తెలియదని నీవధిక్షేపించుట- ఆహా-ఎంతసొగసుగనున్నదయ్యా. సాంఘిసంఘమునకు రాజకీయవ్యాపారములకు సంబంధము లేదు. కావున నీవనినదేదో నాకుఁ దెలియకపోవచ్చునుగాని-ఓ-అరతాను స్వదేశీయపు దుప్పటి కొనుఁగట్టితివే-పాటినూలు జవును పచ్చడపుబొంత తలపైఁ బెట్టితివే-ఇంత స్వదేశీయవస్త్రభారమును సహింపుచుంటివే-నీవిప్పుడాంగ్లేయభాషతోఁ బలికిన నాల్గుమాటలు నాంధ్రభాషలో ననవలయునను జ్ఞానము నీకేల లేకపోయెను? ఎంత స్వదేశీయాభిమానమయ్యా- [నీకిచ్చిన యైదు నిముసములు దాటిపోయినవి-ఇఁక మాటలాడవలదు అని సభాపతి పలికెను.] సరే. ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః. [ఆంధ్రపత్రిక]

ఆ॥ లలన మొట్టమొదటికలయికలోననే యగ్నికిం బొనర్చునా ప్రదక్షి
ణంబు మిమను సంస్కృతింబిట్లు తిరుగుటచూపుఁగాన పెళ్లిసూరిజనులు ౬౪౭

తే॥ సంగముం జేయఁగూడదు సరికదా, తదంగనలతోడ మాటైన నాడఁగూడ
దెవరు శ్రేయంబుకోరుకొనఁగా నిచ్చగింత్రో వారలీరీతి వర్తింత్రవశ్యముగను, ౬౪౮

తే॥ నిప్పువంటిదియాఁడుది, నేతికుండవంటియాతఁడు మగవాఁడు వాస్తవముగ,
గట్టిపడియుండు నద్దానిముట్టుకున్న, ముట్టుకొన్నఁ బదే క్షణమునఁ గరంగు, ౬౪౯

ఆ॥ చెలులనర్థమూలములు ప్రాణులకునెల్లఁ, గాన స్వర్గరోధకారిణులగు
వారి దూరమున వర్జింపవలయును, దగదు తగదు వారి తగులమెపుడు, ౬౫౦

తే॥ సత్కులంబునఁబుట్టిన చానలైన దిట్టఁడౌ మగఁడున్నట్టి తెఱవలైన
రోకమెక్కువగల యమ్మలక్కలైనఁ జపలలయ్యెద రొక్కొక్కసమయమందు,

క॥ జనులెవ్వరిసంగమమున ఘనసంసారాబ్ధిదాటఁగాఁజాలరో య
వ్వనితాజనతకు మించిన పెనుపాతకహేతువున్నె పృథివీస్థలిలోన్, ౬౫౨

ఉ॥ ఎక్కువజాతివయ్యుఁ దమిహీనునిపక్కఁ బరుండఁజూచెదీ
వక్కనిచుక్కయయ్యు నెకసక్కెములాడుఁ గురూపుతోడఁ జే
రెక్కెదవయ్యు సేవకునకెంతయుఁ గైవసమై చరించు న
మ్మక్క! రహఃప్రదేశమున నాడుది కామవిమోహితాత్మయై, ౬౫౩

ఆ॥ కోరునర్థమిచ్చుకోడె కాఁడుండమిఁ బరిజనంబువలని భయముఁ జేయఁ
గట్టులేని చెట్టపుట్టువులగు స్త్రీలు కట్టుగలిగియుంద్రు కాంతులకడ" ౬౫౪

వ॥ అనియిట్లు భర్త్సింపఁబడి కోపసంయుతయై స్ఫురమాణోష్ఠసంపుటయై యమ్మేనక యమ్మునివర్యుం గూర్చి యిట్లనియె, ౬౫౫

తే॥ "దుర్మతీ! కామజంబగుధర్మమెల్ల వదలి నన్ను సకామనై వచ్చుదాని
నొల్లవైతివి కాన నాయొసఁగు శాపమును గ్రహించుచు వైళంబ మూఁడుకఁడగుము,

క॥ ఇప్పుడెచప్పుడుఁగు యతీ! ముప్పునయూలుగుము మోసముడతలుపడఁగన్
దప్పకతలమొలనరయఁగఁ గప్పును బొమ్మింక నీదు కన్నులఁ బొరలున్" ౬౫౬

చ॥ అటు లను మేవిలంబముగ నయ్యెఁదధావిధుఁ డమ్మునీశుఁ డ
క్కటకట! యంతఁ దాకమునఁ గన్నులనిప్పులు రాలఁ గ్రుద్ధుఁడై
పెటపెటఁబండ్లు గీఁటుచును బేర్మిగమండలు గాచ్చనీరమున్
దటుకునఁగొంచు దేవధనతామరసాయత నేత్రికిట్లనున్, ౬౫౭

కం॥ "తామొనర్చియుఁగము నీమనొమ్మతింబు గూడనే, నటులైనన్
గోపించి శపించితి ధనగోపాధమ! బుద్ధినీకయుక్తము, గానన్ ౬౫౮

కం॥ అపుడు జరాజర్ఘరితమౌ భవదంగముకూడ" ననుచుఁ బ్రతిశాపంబ
య్యవనీదేవుఁడొసంగుడు శివశివ! తద్వాక్యమహిమ శీఘ్రము ముదియుక్ ౬౬౦

కం॥ ముడతలువడినశరీరముఁ గనుఁదెల్లఁగ నరసినట్టి కచభరమును నే
ర్పడ నజ్జడధారివలెం జెడుముదిమికినాస్పదం బిసీయనవయ్యెన్, ౬౬౧

కం॥ అయి తద్రూపముతోడన రయముగఁ జని యచటనున్న హ్రదమునముఁగన్
లయపర్యో వార్ధకంబంతయు, వచ్చెను దొంటిరూపు తత్క్షణమాత్రన్, ౬౬౨

చం॥ అదిగని కౌశికుండు పరమాద్భుతమందుచుఁ దాను గూడ శా
హ్రదమున స్నానమున్ సలిపి యయ్యెను దొల్లిటివాఁడ గ్రమ్మఱన్,
బదపడి సంప్రహృష్టులయి స్వర్గణికాంగనయుండపస్వి సౌ
హృదమున మాటలాడుకొని యేగిరి స్వాభిమతంపుఁజోట్లకున్, ౬౬౩

కం॥ ఈదృక్తీర్థ మహాత్మ్యప్రాదుర్భావంబుగాంచి భగవంతుండౌ
గాధేయమౌని యచట నుమాదయితుని లింగమును గ్రమంబుగ నిలిపెన్, ౬౬౪

కం॥ నిలిపి మహోగ్రతపంబును సలుపుచుఁ దక్షేత్రమందు సంస్థితుఁడై తా
నెలమిఁ గుశస్తంబమున విపులముంగావించె నచటఁ బొలిచెడిమడుగున్,

వ॥ అందవగాహనం బొనరించి యెవ్వండు విశ్వామిత్రేశ్వరుం బూజించు వాఁడు శివమందిరంబునకుం జేరంగలిగెడు, నిప్పటికిని సర్వపాపహరంబును సర్వకామప్రదంబుననగు నందలి జలంబు గంగాజల సమంబై కనుపట్టెడు, నది మొదలా తీర్థంబు స్వర్గమర్త్యపాతాళంబుల మూడింటను బేరువడసి నరులకు రూపౌదార్యప్రదంబగుచు నలరారెడిని,

* త్రిపుష్కర మాహాత్మ్యము. *

తే॥ తత్స్థలంబునఁ బుష్కరత్రయమునుండె, దాన నానర్తపతిసల్పెఁ దపము మున్ను,
కార్తికీకపూర్ణిమాతిథి పుష్కరమధ్యమునను నట స్నానమొనరింప ముక్తిగలుగు"

ఆ॥ అనిన విని మునీంద్రులనఘ! యాపుష్కరత్రయము నేనిచేఁ దెలియఁబడెను?
నెట్టులటకు వచ్చె? నేస్థలంబుననుండెఁ? జెప్పవే" యటన్న నప్పుడతఁడు ౬౬౫

ఆ॥ "ఏవచింతు మీకు నే చిహ్నములచేతఁ బుష్కరత్రయంబు పూర్వమందుఁ
గుశికసుతుఁడు తెలిసికొనఁగల్గెనో దాని వినుఁడు సావధానమనసులగుచు,

వ॥ పూర్వమమ్ముని యచట నివసించుచుండఁ గృత్తికాయోగసంయుతంబగు కార్తికీసంప్రాప్తించుటయుఁ దక్షేత్రంబు సర్వతీర్థమయంబగుట యెఱింగి ౬౬౬

తే॥ నేఁడు కార్తికపూర్ణిమ మీఁద, నిపుడు పుష్కరోదకమున స్నానముం బొనర్ప
శ్రేయమబ్బును, నాపక్షంబు, శ్రేష్ఠమునకు పుష్కరము చాలదు, వ్యర్థపోవలేము, ౬౪౨

తే॥ కాననీ క్షేత్రమందున్న శ్రేష్ఠనేని స్నానమొనరించువాఁడ నీసమయము" ద
టంచు నిశ్చయము మొనరించి యాతఁడు శ్రద్ధఁ బూతమౌ చేతమునఁ గూడి పుష్కరముల

కం॥ వెతకుట కారంభించియు నతులిత తీర్థములు చాలనటనలరుటచే
మతి నివియె పుష్కరములని కృతనిశ్చయుఁడగుట కపుడు కృతిగాకంటెన్ ౬౪౩

ఆ॥ ప్రతిజలాశయంబు పరికించి పరికించి శ్రమముఁ జెంది యెటనొ స్నాతుఁడగుచు
నొక్క చెట్టుక్రింద నుపవిష్టుఁడై యంతఁ బొగడఁదొడఁగె నాత్రిపుష్కరముల, ౬౪౪

ఆ॥ "మధ్యఖండమున కమరలోక మామడ దూరమునఁ దెలంగుఁ, జూడిది దాని
కర్ధయోజనస్థ, మాద్యమౌఖండంబు హస్తమాత్ర దూరమందు యుండు, ౬౪౫

తే॥ శుద్ధిపఱచుచు దీర్ఘము లోకజనుల స్నానదానాది కర్మముల్సలుపు నెడలఁ,
బుష్కరత్రయి మటుకాక పోయి చూచినంతమాత్రమువలననే యఘములణఁగు,

తే॥ పుష్కరములున్న యడవికిం బోయి యచటి కాయగూరలతో నేని కడుపునిండ
నొక్క బ్రాహ్మణుఁ దినిపింప నొక్కకోటి బ్రాహ్మణులఁ దినిపించిన ఫలమునొందు,

కం॥ పుష్కరమందలి స్నానముఁ బుష్కరకాననమునందుఁ బొనరుచు తపముల్
బుష్కరమందలి వాసము దుష్కరకార్యములు గాఁగఁదోచెఁడి జగతిన్, ౬౪౬

తే॥ కార్తికపూర్ణిమా తిథిఁ గర భక్తిఁ బుష్కరంబున స్నాతుఁడౌ పురుషవరుఁడు
జననమాదిగ మరణాంత మొనరిచిన యఘంబులెల్లను బాయు నాక్షణమునందు,

ఆ॥ జ్యేష్ఠపుష్కరమునఁ జేరియుషస్సున మధ్యపుష్కరమున మధ్యదినము
సంధ్యఖండమున దినోదయవేళ స్నాతుఁడైన వేగ స్వర్గమొందవు, ౬౫౦

ఆ॥ ఎంతవఱకుఁ బుష్కరాంతర్గతంబుల స్నానమాడ శంద్రుఁ శ్రద్ధతోడ
నంతవఱకుఁ బాతకాశ్రయులైయుందురఖిల దేహధారులవనియందు, ౬౫౧

తే॥ ఇనకరస్పర్శమునఁ జేసి యిరులడంగు బగిదిఁ బుష్కరతోయసంస్పర్శనమున
నఘములడఁగును, బ్రహ్మఘ్నుఁడయ్యుఁ గార్తికమునఁ బుష్కరమున మున్గి విమలుఁడగును,

ఆ॥ ఏమియాత్రవ్రతముల నేమియౌ మఖముల, హోమదానములను నేమియౌను
గార్తికంబొనర్పు ఘనపుష్కరస్నానమునకు నాకలుగువాని ముఖ్యఫలము, ౬౫౩

కం॥ మదుదీర్యమాణమయ్యెడి యిదముక్తి యథార్థమైన యొడలను నిపుడే
సదమల పుష్కరదర్శన మొదవుత" మనియతఁడు పలుకుచుండఁగ దివిపైన్

ఉ॥ "కౌశిక! కృత్తికాసహితకార్తికి నొక్కఁడ దప్పు నెప్డు నా
కాశమునందు నావసతి, కావున నీదివమూర్విఁ బున్నెపుల్

రాశిగనున్న యీయలసదరణ్యమునన్ వసియించుచుండు, శు
ద్ధాశయతంబొనర్చుమిట నభ్యవగాహన మీరు చెచ్చెరన్" ౬౫౫

చం॥ అనియశరీరవాణియొకడొంటయు నయ్యుని "తీర్థరాజ! యీ
వనమున సర్వతీర్థములు వర్తిలుచుండును గాన నేగతిన్
నినునెఱుఁగంగఁ జాలుదును నే" ననిపల్కఁగ మింటఁ గ్రమ్మఱన్
వినఁబడెనొక్కమాట పృధివీసురులార! వినుండు చెప్పెదన్, ౬౫౬

ఆ॥ "ఈయరణ్యమునను నించుకదవ్వున బలుజలాశయములు గలవుకొన్ని,
కల దధోముఖంపుఁగంజాత మవ్వాని యందు నొకజలాశయంబు నడుమ,

ఆ॥ ఊర్ధ్వముఖము తోడనుండు రెండవదానఁ, బార్శ్వ ముఖము తోడఁ బరఁగుమూఁట,
నూర్ధ్వముఖపుఁ బద్మమున్నదే జ్యేష్ఠపుష్కరముగాఁగ నెఱుఁగు గాధి తనయ!

ఆ॥ తిర్యగాననాబ్జ దేదీప్యమాన సరస్సె మధ్యపుష్కరము ఋషీంద్ర!
మఱి యధోముఖాబ్జమహితమౌనదియు కనిష్ఠపుష్కరము మునిప్రకాండ! ౬౫౯

కం॥ ఈచిహ్నంబుల చేతను వాచంయమి! గుర్తెఱింగివరపుష్కరముల్
వేచేయుము స్నానంబు సదాచారము మెఱయ" ననుచు నశరీరోక్తుల్ ౬౬౦

కం॥ వినఁబడుటయు మునినాథుఁడు చనితాదృక్సరసిజాతసహితములగుచున్
గనుపట్టుపుష్కరములను నొనరిచె స్నానంబు మంత్రయుతముగ నచటన్, ౬౬౧

కం॥ పదపడిపితృతర్పణమును ముదితస్వాంతంబుతోడ ముగియించి గుణా
స్పదుఁడో నమ్మునివర్యుఁడు వెదకెను నీవారములను వివిధ ఫలంబుల్, ౬౬౨

ఆ॥ శాకమూలములును సంపాదనముచేసి శ్రాద్ధముంబొనర్చి సత్రమముగ
దానితీరమందె తగ వసియించుచు నుండెఁ జిహ్నదర్శనోత్సుకతను" ౬౬౩

వ॥ అనిన నాభూమీసురులు ౬౬౪

తే॥ "కార్తికిం గృత్తికాయోగకాలమందు జ్యేష్ఠపుష్కరమున నెట్టిచిహ్న మొదవు?
వినఁ గుతూహలమయ్యెడి వేగమాకుఁ జెప్పవే సూత!" యనవుడు నప్పుడతఁడు

తే॥ "కార్తికంబునఁ గృత్తికఁ గైరవాప్తుఁ డెప్పుడు పొందుపుమలం దోఁచు నపుడు వెడలు
వలిన మొక్కటి యుదకంబునడిమినుండి, పొడము నంగుష్ఠమాత్రుఁడౌ పురుషుఁడచట,

వ॥ అంతట శ్రద్ధచేనొనరించుస్నానంబులచేఁ దీర్ఘఫలంబు లభియించెడు, నీ
కారణంబున విశ్వామిత్రుండు సుస్నాతుండై మహాప్రయత్నంబుతోఁ దచ్చిహ్నంబుఁ
బ్రతీక్షించుచుండె, నట్లతండు చూచుచుండుటయు మట్టమధ్యాహ్న సమయంబున

క॥ జనహింసకంబులగుచును వనమునఁ జరియించునట్టి భల్లుక పంచా
ననపుండరీక వృకముఖ ఘనమృగముల సంహరించి కడు శ్రాంతుండై ౧౧౮

క॥ ఆవర్త దేశనాయకుఁడైన బృహద్బలుఁడు వచ్చి హాయనునుడిగి య
పర్ణ్యానికి నమస్కరించియుఁ దా నాయుదకమున దిగెను దాపమువీడన్, ౧౧౯

తే॥ ఇంతలో వేయి కరులవింతతమ్మి ద్వాదశాదిత్యదీప్తిఁ బాధన్పునుండి
బయలు వెడలుటయును జేఁదు పట్టుకొనియె నత్యమౌ నిజహస్తంబు చాచి దాని,

ఆ॥ దానిముట్టుకొనిన తత్క్షణమందున నొక కఠోరనినద ముద్భవించె,
భువనమెల్లఁ దానఁ బూరింపఁబడుటయు నృపతి మూర్ఛవోయి నీటఁబడియె, ౧౨౦

చ॥ కమల మదృశ్యమయ్యె, భృంగక్రజ "మయ్యయొ" యంచుకచ్చి బ
ల్యిమమునఁ బైటికీడ్చెను జలంబులనుండి, యనంతరంబునన్
భ్రమ మొకకొంతసేపటి కపాస్తముగాఁ గనువిచ్చి స్వాంగమున్
క్రమముగఁ గాంచెఁ, గుష్ఠరుజ కానఁగనయ్యెను గాయమంతటన్, ౧౨౧

చ॥ చతికిలఁబడ్డ ముక్కును విపత్రతిమంబగు కుష్ఠునీళ్ళతో
యుతమగు వేళ్లు జిల్లపును నుద్ధురఘుర్ఘరరావయుక్తమౌ
శ్వతికొయుఁ గల్గి యేవమునఁ గూర్చు నిజాంగముఁ జూచి బాష్పసం
ప్లుతమగు మోముతోడ మునిపుంగవుఁ జేరఁగఁబోయి యిట్లనున్, ౧౨౩

కం॥ "భగవానుఁడ! సలిలంబున దిగి మునిఁగినయట్టి నాదు దేహ మకస్మా
త్తుగ నేపరికార మిర్యొడ విగర్హితంబైనయదియె వీక్షింపు మిటుల్, ౧౨౪

ఆ॥ అద్ది యుదకదోషమా? భూమిదోషమా? యెట్లు వడి మదంగ మిట్టులయ్యె?"
ననివచించుటయును నాగాధిసూనుండు విను" మటంచు నిట్టులనియె వారల, ౧౨౫

వ॥ "ఉచ్ఛిష్టుండవగు నీచే స్పృశింపఁబడిన యీపద్మంబు సవిత్రుసంబంధంబైన యది, దానిసడుమ నాసవిత యుండుచుండెడుఁ, గార్తికమాసంబునఁగలువల కనికిఁ గృత్తికాయోగం బెపుడుఘటించు నప్పుడీపుష్కరంబు పుష్కరపుష్కరంబులం బుట్టుచుండెడు, నీవు శ్రీమాతురుండవై యెందుఁ బ్రవేశించి తదియ జ్యేష్ఠపుష్కరంబు, కృత్తికా సంయుతంబగు కార్తికియు నేఁడ, దీని నవలోకించి యీజలాశయంబున శ్రద్ధాభక్తిపురస రంబుగ స్నానంబుసల్పువారు పరమగతిం బొందుదు, రుచ్ఛిష్టుండవగు నీవు కేవల మప హరించుటకై యీకమలంబుం బట్టికొంటి, విందుచేతనె యీఫలంబు సంప్రాప్తంబయ్యె" నని యిట్లువక్కాణించుటయు నాబృహద్బలుండు ౧౨౬

నాగర ఖండము.

క॥ "ఎట్లుపోవునాకు నీదుష్ట్రరోగంబు? తపసు చేయవలెనో తత్పరితంబో?
నియమమో యికేదో? నిశ్చయం బెఱిఁగింపు" మనుచు నిట్లు ప్రశ్న మొనరుచుటయు

ఆ॥ "ఇదియ క్షేత్రమందు నీవు సహస్రాంశుఁ గొలువు, మంచువలనఁ గుష్ఠ మెడలు"
ననుచుఁ బలికెఁ గుశికు డనుగుఁదనూజుండు, విని యటుల్ల యనర్చె మనుజవిభుఁడు,

క॥ తత్క్షణంబ సూర్యప్రతిమను స్థాపించి యత్యంతశ్రద్ధాన్వితుండై విధియుతంబుగఁ బుష్పధూపానులేపనంబులఁ బూజించుచు రవివాసరంబున నుపవసించి రక్తచందనసంయుతంబులగు రక్తపుష్పంబులచే నర్చించుటయు వత్సరాంతంబున వసుమతీశుండు కుష్ఠవ్యాధినుండి విడువఁబడి ద్వాదశార్కసన్నిభుండయ్యె, మఱియు స్వారాజ్యంబధిగమించియు ననేకంబులగు భోగంబు లనుభవించియు దేహాంతంబున దిననాథుం గలసెఁ గావున బుద్ధిమంతుఁడగు విశ్వామిత్రుండు భూజనులకుఁ బ్రకటించిన యాపుష్కరతీర్థంబునఁ గార్తికమాసంబున స్నానంబొనరించువాఁడు బ్రహ్మలోకంబునకరిగెడు, నట్లె వంశు బృహద్బలప్రతిష్ఠితుండగు భాస్కరునివీక్షింపుము నాసత్సరం బాదిత్యవాసరంబున వతినిం బూజించువాని సర్వరోగంబులు సంక్షయంబునొందెడు, నీరోగుం డిష్టంబులం బొందుఁ, దీక్ష్ణదీధితియనుగ్రహంబున నిష్కాముసకు మోక్షంబు కరతలామలకంబగుఁ, గార్తికిం గృత్తికాయోగంబున సుపుణ్యంబులగు త్రిపుష్కరంబుల వృషోత్సర్జనం బొనరింప నశ్వమేధఫలంబు సంప్రాప్తించుఁ, గనుక నే "యొక్కఁ డేనిగయాశ్రాద్ధంబు సేసెడి, లేదేని యశ్వమేధంబున యజించు, నీలవృషభంబు నెనివదలు" నని సుతులఁ బెక్కండ్రఁగోరవలయు, సర్వతీర్థంబులును సర్వదానంబులును నొకయెత్తును గార్తికమాసంబునఁ బుష్కరత్రయంబున విడవఁబడినవృషభం బొకయెత్తునగా భావింపనది, శ్రద్ధాయుతంబుగ నెవఁడిది యాకర్ణించుఁ బఠించు వాఁడు సర్వకామంబులం బొంది బ్రహ్మంబునం గలయు" నని యిట్లువక్కాణించుటయు ఋషు లతనింగనుంగొని ౭౭౯

* సారస్వత తీర్థ మాహాత్మ్యము *

ఆ॥ ఇతరతీర్థములును నెవియెవ్వియచ్చోట వెలసియున్న యవియు వినఁగ వేడ్క
యగుచునుండెఁ జెప్పవయ్య మహాత్మ!" యంచడుగుటయు నసూతుఁడనియె నిటుల,

తే॥ 'అచట సారస్వతంబునా నలరుతీర్థ మింకనొక్కటిగలదు మునీంద్రులార!
మూఁగవాఁడును నద్దాన మునుకవేసి వాగ్విచక్షణుండగు నేమివలయు నింక, ౭౮౦

తే॥ పడయుం మానవ్యదైవికవాంఛితములఁ బొందు సత్యముఖోత్కృష్టభువనములను,
దానఁ గృతమజ్జనుండైనధన్యతముఁడు కొందఱగారానివాంఛితం బొకటియును స్నె.

చం॥ మును బలవర్ధనాఖ్య నొకభూపతి యంబుధిమధ్యగాఖిలా
వనితలమేలు చొక్కఁగనుతు వాసిని గాంచి సురక్షితంబుగాఁ
బెనుచుచునుండె నాలనికిఁ జెప్పెవె మెమ్మెమెకన్న నెక్కుడౌ
మనుజసమగ్రహమైన యొకమాటయు రాదది యేమిపాపమో, ౬౩

ఆ॥ అంబువీచియనెడి యారాచపట్టితా వరుస సప్తసమలవాఁడు గాఁగఁ
బగరచేత నాజి బలవర్ధనాఖ్యుండు బలిమిమై వధింపఁబడియె నకట!, ౬౪

ఉ॥ అంతట వాగ్మియైన నృపునాత్మజుఁ డిట్టికఁ దొందరపాటుకున్
జింతిలి మంతురు లక్కరవు చేయున దెద్దియు లేక మేదినీ
కాంతరు నూకబాలునె కాంతునిగాఁగవిధించి, రాజడ
స్వాంతుని లెక్కసేయక ప్రజల్మతిమీఱిచరించి రెంతయున్, ౬౫

కం॥ జలచరములువోలెను దుర్బలులను బలియురు వధింపఁబొల్పడుటయు నా
యలజడిగాంచి యమాత్యులు కులగురుఁడు వసిష్ఠమౌనిలకుం జని భక్తిన్ ౬౬

తే॥ ఈనృపాలకబాలున కేవిధంబొ త్వరగ మాటలువచ్చు నుపాయమున్నఁ
జూడుమార్య!, జడుండౌట క్షోణియెల్ల జనవిహీనతగనుచుండె సక్రమముగ"

వ॥ అని యిట్లు సంప్రార్థించుటయు నవ్వసిష్ఠుండు పెద్దయుంబ్రొద్దు యోజించి యా
రాచపట్టివినుచుండ నాత్రిసమోపేతులును వినులుచు నగు నాపెద్దలతో నిట్లనియె,

ఆ॥ "అమరు హాటకేశ్వరమున సారస్వతతీర్థమ్ మిష్టములను దీర్పఁగలది,
దానిలోన నితఁడు స్నానముం గావింపఁ జతురవచనరచనచణతఁగలుగు" ౬౯

కం॥ అనియిటు వాక్రుచ్చుటయును వినియమ్మనుజేశ్వరుండు వెంటనె యటకున్
జని స్నానంబొనరింపఁగ ననుకూలకలస్వనోక్తు లప్పుడకలిగెన్, ౭౦

తే॥ ఆ నిమహిమం బెఱింగి యాధరణిపతి సరస్వతిని ధ్యానమొనరించి రయము యేటి
తటమునందలి మృత్తిక తాగ్రహించి భారతీవిగ్రహముఁజేసె బలు సొగసుగ,

సీ॥ అత్యంతకమనీయమైన పేశలయంభోరుహం బొక్క హస్తమునను
నాక్షిప్తరుచి బృహన్నక్షత్రమాలయౌ నక్షమాలిక యొక్కహస్తమునను
విష్ణుపదినది విమలపయఃపూర్ణమగు కమండలు వొక్కహస్తమునను

వేదవేదాంగాది వివిధవిద్యాస్థానమైన పుస్తక మొక్కహస్తమునను
జక్కనమరిచి భుజచతుష్టయముతో సహితసారస్వతప్రతిమను రచించి
నిర్మలంబగు రాతిపై నిలిపి దాని నర్చనము చేసి యీరీతి నభినుతించె, ౬౯-౨

ఆ॥ "సదసదాత్మకంబు సర్వంబు నీయంద యగ్నిఁ గాష్ఠమట్లు లడఁగియుండు,
బంధమోక్షరూపపదసంతయును దేవి! యుక్తమగుచు నీవ వ్యాప్తమయితి, ౬౯-౩

సీ॥ సిద్ధిస్వరూపవై చెలగుచుండెదు నీవ యెల్లమనములందెపుడు దేవి!
వాచాస్వరూపవై వర్తించెదవు నీవ యుందటిజిహ్వలందనయమంబ!
జ్యోతిస్స్వరూపవై ప్రీతినుండెదు నీవ సకలజనాక్షుల సతముతల్లి!
భక్తిచే గ్రాహ్యవై పరఁగుచుండెదు నీవ త్రిభువనంబులలోన దేవదేవి!
నీవ కీర్తియు ధృతియును, నీవ ప్రభయు, నీవ భక్తియు మేధయు, నీవ క్షుధయు,
నీవ తుష్టియుఁ బుష్టియు, నీవస్వధయు నీవ నిద్రయుఁ, బ్రీతియు నీవ యగుదు,

సీ॥ వపువును స్వాహయు బ్రహ్మాణి రతియు విభావరి క్షితి సినీవాలి గంగ
సత్యంబు ధర్మంబు శాంతి మనస్విని లజ్జయు స్మృతి దక్ష లక్ష్మి గౌరి
రాకయుఁ గుహువు సరస్వతి రోహిణి గాయత్రి సావిత్రి కలయు శ్రుతియు
వినతయుఁ గద్రువు వృష్టియుఁ గృషియును గాష్ఠయుఁ దుష్టి దాక్షాయణి శివ
మతి బలా నాడి దితి దేవమాత రసన మున్నుగాఁగల ముల్లోకములఁ జెలంగు
సర్వమును నీవయగుదు వో సర్వభూతవాసినీ! శరణాగతావనకృదంబ! ౬౯-౫

సీ॥ కిన్నరగంధర్వ గీర్వాణ సిద్ధ విద్యాధరోరగ భూత దైత్యవరులు
యక్షగుహ్యక పిశాచాదులును ద్వత్కృపాబలమున సంసిద్ధిఁ బడయుచుంద్రు,
బహుళసంఖ్యాకులై పరఁగుచున్న కతాన సక్రమంబుగఁ జెప్పఁజాలఁగాని
భవదనుకంపనం బాత్రులైవిలసిల్లు చిరకెంతమందిలే రిట్టివార,
లితరదేవత లెన్నెన్నొ గతులఁ గొలువఁ బాపముల రూపుమాపుదు రోపశేశి!
యించుక నుతించినంతనే యీవు కరుణ నెల్లయఘములఁ బోకార్తు వేమనందు"

వ॥ అని యిట్లు సన్నుతించుటయు దేవేశియైన యాభారతి తత్క్షణంబ ప్రత్య
క్షమై యక్షీణకృపాకటాక్షవీక్షణంబుల నారాజహార్యకు నీక్షింపుచు ౬౯-౬

క॥ "ఈ వగపటచెడి భక్తికి నీవొనరుచు స్తోత్రమువలు నెలమి ఘటిల్లెఁ
గావున నో భూపాలక! యీవు వరంబడుగు మిత్తు నే" నని యనుచుఁ ౬౯-౭

నెన్ని చింతలు దొరికిన నేమిఫలము
న్యాయమతులార ! యో భారతీయులార ! ౧౭

సీ॥ జాతీయవిద్యా విభూతిసౌభాగ్యంబు
నేటదొరికెఁ డి దౌర్భాగ్యమేగుదెంచె
ఆత్మవైభవమెల్ల ననార్యగ్రహణముఁ జేసి
చింతిల్లుసమయంబు సిద్ధమయ్యె
తగనివారలకెల్ల దాసానుదాసులై
వర్తిల్లువేళ సంప్రాప్తమయ్యె
అభిమానమును వీడనాడి స్వాతంత్ర్యంబు
గోల్పోవు మార్గశకోనలుసాగె
గీ॥ పూర్వమునుండి గౌరవస్ఫూర్తిఁ గాంచి
తేజరిల్లెడు మనపుణ్యదేశమునకుఁ
గలిగినదురంత మొక కంటఁగాంచరయ్య
న్యాయమతులార ! యో భారతీయులార ! ౧౮

సీ॥ సత్వశుద్ధి వహించి సమయింపఁ జేయరే
యక్రమంబగు వైరిపక్రమంబు
నీచసేవలు మాని నియమింపఁ జేయరే
చపలంబులగు మనస్సామజముల
దురభిమానము వీడి తొలఁగింపఁ జేయరే
దేశమాతకుఁ గల్గు దీనవృత్తి
అతితృష్ణ విడనాడి బ్రతికింపఁ జేయరే
దివ్యంబులైన జాతీయకళల
గీ॥ వ్యర్థముగఁ గాలమేగిన బహుళకార్య
సాధనంబగు. మానవజన్మమునకు
నేమి సార్థక్యమును మనూహింప రేమి
న్యాయమతులార ! యో భారతీయులార ! ౧౯

సీ॥ మనపూర్వమహిమంబు మరల నెట్లబ్బునో
తగుయత్నములనెల్లఁ దెలుపరయ్య
మనమహాభాగ్యంబు మరల నెట్లబ్బునో
సూక్ష్మమార్గంబునఁ జూడరయ్య
మనసదాచారంబు మరల నెట్లబ్బునో
తెలివితేటలతోడఁ దెలియరయ్య
మనమనస్స్థైర్యంబు మరల నెట్లబ్బునో
నిద్రపోవక గమనింపరయ్య
తే॥ మనవివేకంబు మనప్రసిద్ధి మనయశంబు
మనమహానంద ధామంబు మనగుణంబు
మరల నెట్లబ్బునో హేతు వరయరయ్య
న్యాయమతులార! యో భారతీయులార! ౨౦

ఉ॥ శంకలు సేతురింతకు విచక్షణవైఖరి లేదు శాస్త్రముల్
బొంకనియండ్రు పాతకుల మోహముచే నగుఁ బోరయో "కలౌ
వెంకటనాయకో" యనెడి పెద్దలవాక్యముఁబట్టి నీకు నా
వెంకెలపట్లు కొన్ని వినిపించెదఁ గాంచుము వెంకటేశ్వరా! ౨౧

శా॥ ఎన్నోజన్మములెత్తినందుకు ఫలం బీయగ్రజన్మంబు ని
ష్పన్నంబయ్యెఁ గదయ్య దీనికిఁట దుష్కర్మప్రచారంబు ల
న్నన్నా! భోగ్యములంట యోగ్యమఁట నాహా; యేమియీవింత
నీ వున్నావో? కలికాలమునను మఱి లేవో? వెంకటేశప్రభూ! ౨౨

మ॥ అతిబాల్యంబున నే వివాహములు సేయం బోలు ద్రవ్యంబుకై
మతిహీనాత్ముల కిద్దుమొద్దులకు నమ్మంగోలుఁ బైనుండెలై
పతులేక వేలోకపెండ్లి సేయవలె వాటక్ నాడునుంజావ వేర్
పతికీయక వలెనంచు శాస్త్రములు సంభాషించెగా యీశ్వరా!

శా॥ న్యాయాన్యాయవివేచనంబడఁగ నద్వ్యాపారసంపత్తిపో
జాడెన్ శాస్త్రనిషిద్ధకర్మలకుఁ బ్రాయశ్చిత్తముల్ వోయె జా

తీరగు చారపుం బేటికోఁ గలసె వేత్తృత్వంబు గట్టెక్కనిం
కేయోగంబు లిఁకే స్వధర్మవిధు లింకే యోగమో యీశ్వరా! 23

ఉ॥ జుట్టులుదీసి వేసి గడుసుందరమున్ వహియించి జందెముల్
గట్టులుగట్టి పెట్టి తిలకంబు నూడిచి మూఢప్రౌఢులన్
బొట్టనుఁ దొక్కి చెప్పెదరు బుద్ధుల నట్టికి నెక్క లేని వాఁ
డెట్టుల స్వర్గ మెక్కు నిదియెక్కడి బ్రహ్మసమాజ మీశ్వరా! 24

చం॥ కటకట; సంఘశుద్ధి యనుటం గలదు బుద్ధికిఁదోఁచినట్లు సే
యుట యొకధర్మశాస్త్ర మది యొప్పని తప్పని లేదు సారెకున్
జిటచిటలాడు చే యొక పిశాచము నోటికివచ్చినట్లుకూ
యుట యొకనీతి వాక్యమియయో యిది యెక్కడి పాపమీశ్వరా! ౨౫

ఉ॥ లోకమునందు బ్రాహ్మణులలోన ననేకత లుద్భవిల్లె నా
పోకలఁబట్టి ధర్మములు పూజ్యములయ్యెఁ గలిప్రచారమం
దీకత లిట్టులుండఁ బయి నేమని చెప్పుదు గోరుచుట్టుపై
రోఁకటిపోటు చందమునఁ గ్రొత్తగ నీకత లెచ్చె నీశ్వరా! ౨౬

ఉ॥ ముంగల దేహమున్ మఱచి ముండలగుండలఁ బెండ్లియాడి యా
యంగనలావయిన్ జరుపునట్టి స్వతంత్రత కోడి జాతివా
రింగని రెంటికిన్ జెడిన రేవడనైతి నటంచు నాత్మలో
దొంగకుఁ దేలుకుట్టినటు దుఃఖులు వారలఁ జూడు మీశ్వరా! ౨౭

ఉ॥ ఇమ్మెయి నీయనాథలకు నిట్టి దురాచరణమ్ము చేతఁ గ
ష్టమ్ములు దప్పునా? విధి హుటాహుటి వ్రాసిన వ్రాఁత దప్పునా?
కామ్యములు వచ్చునా! వయిదగల్గొనియుండెడి చావు పోవునా?
యిమ్మహి నేమిలాభమని యేడ్చుచునుండిరి దీనికీశ్వరా! ౨౮

చం॥ పెదతల కెక్కఁ జెప్పఁదగు పెద్దలమాటలు స్వల్పబుద్ధులే
ర్పడె వినయంబు డీలువడె గ్రంథవిమర్శనమార్గమూడె నో
ర్పడిగ యసూయ పైకొనియె నుత్తమశక్తి నశించె నిక నె
క్కడిమతధర్మ మెక్కడి పవిత్రకారము లెక్కడి సౌఖ్య మీశ్వరా! ౩౦

ఉ॥ తప్పని కార్యభారమని తక్కువవారికి వెల్లడించుచున్
దిప్పలువచ్చు మాకు విధి తెచ్చినపాట్లివి దేశమాతకున్
ముప్పు ఘటిల్లెఁ బూర్వులతిమూఢులు నేరరటంచుఁ జేతులన్
ద్రిప్పు నుపన్యసింపకుఁడి దేశము వాసి తొలంగిపోయెడిన్ ౩౪

సీ॥ తొట్టికేచి? తాళిబొట్టు గట్టఁగనేల?
విధవలైరని గోలవెట్టనేల ?
ముసలిగొడ్డుకుఁ జిన్ని బుడుతఁగట్టఁగనేల ?
ముండలైరని యేడ్చుచుండనేల ?
డబ్బుకై కొఱగాని తబ్బిబ్బుపడనేల ?
బోడులైరని చిన్నవోవనేల ?
ధర్మశాస్త్రమ్ముల దారిఁదప్పఁగనేల ?
కుంకలైరని బిట్టుకుందనేల?
గీ॥ ఏలయీలాటిపాట్లు మీకేల? యిట్టి
విధవపెండ్లిండ్లగోడు చీ? విన్నవారు
కన్నవారును నేమందురన్న నిట్టి
సాహసంబేల? మీకు సంస్కారులార ౩౫

ఉ॥ దేవులు రాళ్ళుగావె? యవి తీర్చునె? కార్యములెల్ల విప్రసం
భావన లేమి హెచ్చు మగవారలకుంబలె నాడువారికిన్
లావగు నీస్వతంత్రపుఁ గలాపము లేటికి లేవలందురీ
దేవురుగొట్టు ప్రశ్నలకు దేవుఁడ యుత్తరమీయఁగావలెన్ ౩౬

సీ॥ ఉద్భవించిరిగదా యుర్వి మోకాళ్ళకు
బట్టనెత్తికి ముళ్ళువెట్టువారు
బయలుదేరిరిగదా నయముగా నంచేత
నోపి వైకుంఠంబుఁ జూపువారు
తారసిల్లిరిగదా బరుగా నొడ్డెక్క
తెప్పతగులఁ బెట్టు గొప్పవారు

సంభవించిరిగదా చారచక్రమ్ముచేఁ
బాలునిడుగఁ జేయఁజాలువారు ౩౬

గీ॥ ఏగఁ దెంచిరిగద పట్టి తాగఁ బోతు
కూఁతలనుగూఢ సభలలోఁ గూయువారు
దాపరించిరిగాదె పొత్తముల మొగము
నైనఁజూడక పండితులైన వారు ౩౭

ఉ॥ శ్రీవిభవాభిరాముమగు చెయ్యుల నావలఁద్రోసి పంచముల్
గావలె బోడిముండలును గావలెఁ బోవలె జాతి పుష్పిణుల్
గావలె నంచు నిర్వ్యథఁ గఱావిక లాందెదరే "వినాశకా
లే విపరీతబుద్ధి" యను లెక్కకు మిక్కుట మొక్కడున్నదే, ౩౮

చ॥ మానుడుఁ దుష్టవాదములు మానుఁడు ధర్మవిహీనమార్గముల్
బూనుఁడు కార్మికత్వమును బూనుఁడు పూర్వతనాభిమానముల్
గానక లేనిపోని నుడికారములన్ వినఁబోకుఁడీ "స్వధ
ర్మేనిధనం" బటన్న పరమేష్ఠికి గోష్ఠముఁజూప బోకుఁడీ ౩౯

ఉ॥ దేవులు రాళ్ళు గుండ్లఁట స్వదేశమునం దభిమానమంట మై
గా వెస నాంగిలేయుల ప్రకారము పోవలెనంట యంచి పీ
ప్రోవలయంట దీనికఁట దోసము లేదఁట దీనికర్థమే
యావిధి మూలగోలలిఁక నేఁటికి దాఁటులుగాక నోటికిన్ ౪౦

సీ॥ విధవావివాహముల్ విధులయ్యె బ్రాహ్మస
మాజముల్ శ్రేష్ఠధర్మంబులయ్యె
ప్రౌఢాంగనాకరగ్రహణముల్ బలమయ్యె
సంఘసంస్కృతులు విస్తారమయ్యె
జాతిమేళనము విశ్వాతిరేకంబయ్యె
పతితసంసర్గంబు ప్రబలమయ్యె
నౌకాప్రయాణంబు లోకాతిశయమయ్యె
నిమ్నజాత్యుద్ధృతి నిగమమయ్యె

గీ॥ స్నానసంధ్యాదు లనఁగం బెజాతిధర్మ
వర్తనము లెల్ల జీవచ్ఛవంబు లయ్యెఁ
గూర్మిగల మాభరతమాత కొంపఁ జెఱుప ను
నట్టు లిట్టిసుపుత్రులు పుట్టకేని॥ ౪౧

సీ॥ నల్లకుక్కలనెల్లఁ దెల్లకుక్కలఁ జేయు
  శక్తిఁ జూపిన మాకు రక్తిగల్గు
బిగుగుబోఁడులనెల్ల మగవారలను జేయు
  మహిమఁ జూపిన మాకు మమతగల్గు
జంగుపిల్లులనెల్ల ముంగిపిల్లలఁ జేయు
  పదవిఁ జూపిన మాకు ముదముగల్గు
మాలలింగని బోడిసాలెగంగని జేయుఁ
  దెలివిఁ జూపిన మాకు బలముగల్గు
గీ॥ కాని యీ వట్టిబోడికుంకలకు మూఁడు
ముళ్లనిచ్చి యైదువలటంచుఁ బ్రదుల్లిపడిన
మాత్రమున మీమతంబున మాకు నమ్మ
కంబుజనియించునయ్య ! సంస్కర్తలార ! ౪౨

మ॥ మతిమంతుల్ బహుశాస్త్రకోవిదు లసామాన్యప్రభావక్రమా
న్వితు లార్యుల్ మనపూర్వులే విధులనేనీ లోపముల్ లేని సం
గతులన్ జేసి కఖండకీర్తి నిలువంగాఁ బెట్టిరో యిట్టి భా
రతఖండంబునకుం గళంకమిది సంప్రాప్తించెనే నాఁటికిన్॥ ౪౩

ఉ॥ ఆర్యులనార్యులైరి ప్రియమందెఁ దపంబులు నాస్తికత్వచా
తుర్యము మించె ధార్మికవిధుల్ నశియించె స్వతంత్రవృత్తి ప్రా
చుర్యముఁ గాంచె శాస్త్రపరిశోధనముల్ శమియించె వర్ణ
సాంకర్యము హెచ్చె నీభరతఖండమునన్ సుకృతంబు నిల్చునే॥

సీ॥ "అష్టవర్షాతు కన్యా"యటంచు వచించు
  ధర్మశాస్త్రముల సందర్భమెఱిఁగి

"ప్రాప్తే తు ద్వాదశే వర్షే" యటంచుఁ బ్రా
రంభించు స్మృతుల సారంబు దెలిసి
"తస్మాద్వివాహయేత్ కన్యా" మటంచుఁ దె
ల్పుచునుండు పెద్దపల్కులు గణించి
"స్త్రీణా ముపనయనస్థానే వివాహః" మ
చార్యులొప్పించు తాత్పర్య మెంచి
గీ॥ పూర్వమునుండి యాచార్యపూర్వకముగ
వచ్చుచుండెడు నాచార మిచ్చగించి
యగ్నిసాక్షిగ మీకన్నియలకుఁ బెండ్లి
సేయుఁడీ భద్రమగు భారతీయులార! ॥ ౨౪

సమకాని దైవశక్తుల నొసంగుచుఁ బాతలనాఁటినుండి స
క్రమముగ వచ్చుచుండెడి పురాతనధర్మములన్ త్యజించి బ
ల్మిమెయిఁ దపోబలంబు శమింపఁగఁజేయు రజస్వలావివా
హములను బ్రాజ్ఞు లొప్పెదరటంచు దలంపకుఁడయ్య నేర్పరుల్ ౨౫

ఉ॥ ధారుణి నాస్తికత్వమున ధర్మము పుణ్యము పాపమంచు సం
స్కారములుండ వేవియు నిజమ్మది యాస్తికభావమందు నా
తీరునఁగాక యన్నియు విధింపఁబడెన్ మనకేది యోగ్యమో
యారయుఁడయ్య నాస్తికులమా? మన మాస్తికకోటివారమా,
సీ॥ ఇట్టి పాపిష్ఠులై పుట్టిరా? నాకంచు
భరతమాత చిరంబు వగవకుండ
ఇఁకమాకు దిక్కెవ్వ రేగుచుంటిమటంచుఁ
బుణ్యకర్మములు వాపోవకుండ
గతిలేదు క్షేమింక బ్రతుక నేటికటంచు
వేదముల్ కంట నీర్వెట్టకుండ
మావైభవములెల్ల మంటిలోఁ బడెనంచు
జీవాలయములు చింతిల్లకుండ

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బొల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు.

౧ చోడవరపు దేవరాజుగారు, కంట్రాక్టరు - బెజవాడ.

౨ పూటుకూరి కోటయ్యగారికుమారుడు వెంకటేశ్వరులుగారు - చీరాల.

3 కురుగంటి పున్నయ్యగారు, ప్లీడరు - వంగోలు.

౪ గుంటూరు వెంకటసుబ్బయ్యగారు - పెదపుత్తేరు.

౫ ఆంధ్రవిద్యాభివృద్ధిసంఘము - చిత్తూరు.

౬ కంచిరాజు లక్ష్మీనరసింహంగారు, వకీలుగుమాస్తా - కడప.

౭ పడుచూరు సీతారామయ్యగారు - కడప.

౮ మక్కపాటి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు - అనమనమూరు.

అభినవసరస్వతి

పత్రికాధిపతి :— [illegible] పట్టాభిరామశాస్త్రి.

ఇదియొకమాసపత్రిక, ఇందు ప్రాచీన సదాచారధర్మప్రబోధకములగు శాస్త్రీయవిషయవ్యాసము లును, విమర్శనములును, విద్యావిషయక ఇతరవిషయకవ్యాసములును ప్రకటింపబడును. ప్రాజ్ఞజనసమ్మతములగు తాత్కాలికవ్యాసములవలన గలుగు సానందముగాక చందాదారులకు సం॥కు 2-8 అపూర్వగ్రంథములలవడును. చందా సం॥ 1కి రు 8-0-0

మా కార్యస్థానమున దొరకు పుస్తకములు.

1	అల్లయాచార్యవిజయము	(	4	0
2	కరిణికోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	0	4	0
4	కంసవధ నాటకము	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు] ...	0	4	0
6	గోత్రప్రవాక్షుపీరగుదుపరంపర	0	2	0
7	కులు [మనుతికితకమునకు సంస్కృతము] ...	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దప్రచారము ...	0	3	0
9	విగ్రహారాధనఖండనఖండనము	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి] ...	0	4	0
11	సంగదోషము	0	8	0
12	వీరభాగవతము [ముంగొండ వీరభద్రకవి] ...	1	4	0
13	పుళిందావివాహము [పత్రికాధిపతి] ...	0	4	0
14	గురిగింజ, వత్సలనీతిశతకము	0	2	0
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి] ...	0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి] ...	0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము] ...	0	8	0
18	పశ్యంపుశ్యం ,, ...	0	2	0
19	పశ్యశబ్దవిచారము ,, ...	0	2	0
20	పురశ్చరణము ,, ...	0	2	0
21	శంతనరాజచరిత్ర	0	14	0
22	రజస్వలావివాహఖండనము	0	6	0
23	వర్ణవ్యవస్థ	0	4	0
24	స్వర్ణకారవ్యవహారము	1	8	0
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము	0	10	0
26	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	0	1	0
27	నూతసంహిత-ఆంధ్రము	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.